
# హైదరాబాద్ ప్రజలను ఏప్రిల్ ఫుల్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం...

## టీ టీ డి పి జాతీయ ప్రచారకర్త జె. దశరథ్

**తెలంగాణ వీణ / బోడుప్పల్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని రోజులుగా ఎంతో ఆర్భాట%శీ%గా పెద్దఎత్తున ప్రభుత్వం ప్రకటనలు చేస్తువస్తూన్న ఏప్రిల్ 1.నుండి తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డులు ఉన్న ప్రతి వారికీ మనిషికి 6.కిలోల ఉచితంగా రేషన్ ఇస్తున్నట్లు ఆర్భాటం చేసిన ప్రభుత్వం ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి సివిల్ సప్లయ్ అధికారులు ఊహాకు అందని ప్రకటనలతో ప్రజలను మోసం చేసే విధంగా 6.కిలోల సన్న బియం పథకం ఆదిలోనే తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు షాకు ఇచ్చిందని తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రచార కార్య దర్శి జె దశరథ్ ప్రభుత్వంపై మండి పడ్డారు ముఖ్యంగా హైదరాబాద్ నగరమును తొలగించడం ఎంతవరకు సబబు అని దశరథ్ పేర్కొన్నారు ముఖ్యంగా హైదరాబాద్ నగరము తెలంగాణకు రాజధాని ఆ రాజాధికారంలో అనేక మంది ప్రజలు నిరుపేదలు జీవనం సాగిస్తున్నారని వారికి ఈ ఉచిత బియ్యం నుండి ఎందుకు తొలగించారో ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని ఈసందర్భంగా దశరథ్ స్పష్టం వ్యక్తం అట్లాగే ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా ఇస్తామని చెప్పి మరి హైద రాబాద్ ను ఏవిధంగా పక్క నపేడతారని ఆయన అసహనం వ్యక్తం చేశారు అట్లాగే నగరంలో 2019 లెక్కల ప్రకారం నగరంలో ఉన్న రేషన్ షాపులు దాదాపు 700.వంద ల నుండి 800.వదల రేషన్ షాపులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అట్లాగే ఒక రేషన్ షాపుకు కార్డ్ హోల్డర్స్ 300..నుండి 500.కార్డ్ హోల్డర్స్ ఉంటారని ఈసందర్భంగా దశరథ్ పేర్కొన్నారు హైరాబాద్ తెలంగాణ రాష్ట్ర లో భాగం కాదా..? ఎందుకు ఉచిత బియ్యం పథకాన్ని తొలగించా రో ప్రభుత్వం తెపాలని ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సివిల్ సప్లయ్ అధికారులు ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన రాష్ట్ర ప్రబుత్వాన్ని డిమాండ్ చేశారు. ఒకవేళ హైద్రాబాద్ నగరంలో ఈ ఉచిత బియ్యాన్ని అందుబాటులోకి తేవాలని అదే విధంగా ప్రభుత్వం నిమ్మకు నీరేత్తే విధంగా ఉంటే ప్రభుత్వం తీవ్ర పరిణామాలు చవి చూడవలసి వస్తుందని అదేవిదంగా తెలంగాణ ప్రజలకు సరిగ్గా సన్న బియ్యం ఇయ్యకుండా రాష్ట్ర%శీ% దాటి ఎక్కడో ఉన్న పొరుగు దేశం అయిన పిలిప్పిన్ కు బియ్యం పంపించడం ఎంతవరకు సమంజసం రాష్ట్ర ప్రజలు గుర్తించాలి..? అని అయన అన్నారు.తెలుగు దేశం పార్టీ నాయకుడు జె దశరథ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అమ్మడం అన్యాయం.

### సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్.

**తెలంగాణ వీణ**



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లోని దాదాపు 400 ఎకరాల భూమిని చవక ధరకు ప్రవేటు వ్యక్తులకు అమ్మడం భారత కమ్యూనిస్ట్ పార్టీ పూర్తి వెతిరేకిస్తుంది అని ఈ విధానని ఖండిస్తున్నట్లు ఒక ప్రకటనలో వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకాని సీపీఐ పార్టీ పూర్తిగా వెతిరేకిస్తుంది. విద్యార్థులకు ఉపయోగపడే భూములను కాపాడవలసిన ప్రభుత్వం దానర్జినే ద్యేయంగా ముందుకు వెళ్లాడా పై వారు మండిపడరు. ప్రకృతిని, మూగజీవులను కాపాడాలని వారు డిమైండు చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వెతిరేకంగా విధానని వెనకకు తీసుకోవాలని లేని పక్షం లో పేద ఎత్తున్న ఆందోళన నిర్వహిస్తాము అని హేచ్చరించారు.



# ఎం ల్ సి కోడ్ మరిచారు... సన్న బియ్యం పంచారు..

**తెలంగాణ వీణ / బోడుప్పల్**

తెలంగాణలో ఒకవైపు ఎం ల్ సి ఎలక్షన్ కోడ్ ఉండగా సన్నాబియ్యం ఇవ్వడం ఎలక్షన్ కోడ్ ఉన్నప్పుడు ప్రభుత్వం ఏవిధంగా తెలంగాణ వ్యాప్తంగా ఉచితంగా సన్న బియ్యం అందిస్తామని ప్రభుత్వం ప్రకటించడం నేరమణి తెలంగాణ టీ టీ డి పి జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్ అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాలో ఎం ల్ సి ఎన్నికల కోడ్ ఉన్నా ఈవిధంగా ప్రజలను మోసంచేయడం రాష్ట్ర ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు. ఎలక్షన్ కోడ్ ను ప్రభుత్వమే ఉల్లంఘనలకు పాల్పడం ఎంతవరకు సమంజసం అని దశరథ్ స్పష్టం చేశారు



# సన్నబియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం

### పేదవాడి ఆకలికి ఆత్మగౌరవ పోషకం

### రేవంత్ అన్న సన్నబియం పథకం గ్రామ గ్రామాన ప్రారంభం

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 1 :**

సన్నబియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయమని మార్కెట్ కమిటి ఛైర్మన్ నర్సింహులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్రా నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్ ఫోర్ట్ అథారిటీ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పట్టిన సన్న బియ్యం పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం తుంకుంట, అలియాబాద్, ముడుచింతలపల్లి మున్సిపాలిటీల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు పూర్తీ స్థాయిలో ఆహార భద్రత కల్పించాలనే ప్రభుత్వ సంకల్పం అని గత ప్రభుత్వం అందజేసిన దొడ్డు బియ్యం ప్రజలు నచ్చక తినక అవీ దళారి వ్యవస్థకీ లబ్ధి చేర్చుకురిందాన్నారు. సన్న బియ్యం పంపిణీ వల్ల ప్రజల ఆహార భద్రత మెరుగుపడిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు వై ఎస్ గౌడ్, బండి జగన్నాతం, మండల వైస్ ఎంపిపి మంద శ్రీనివాస్ రెడ్డి , ఎంపిటిసి అఖిలేష్ రెడ్డి , కంటం కృష్ణా రెడ్డి, బండి రాంరెడ్డి, యూత్ కాంగ్రెస్ అద్యక్షులు శ్రీకాంత్ గౌడ్, బండి శ్రీకర్ రెడ్డి, మేడి మల్లేష్, వంగ నర్సింహా రెడ్డి, దోసకాయల వెంకటెష్, బాల్ నర్సింహ, లక్ష్మరెడ్డి, బండి రవి, నవిన్ చారి, బోమ్మలపల్లి శేకర్ యాదవ్ తుంకుంటలో శ్రీ సీతా రామ స్వామి దేవస్థానం ఛైర్మన్ పేండం లక్ష్మి నారాయణ(నాని)ధర్మకర్తలు ఎల్లేంకి భారతి, వలందాసు మురళి గౌడ్, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూధన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్లు తిరుపతి శంకర్ గౌడ్, దేవరశెట్టి రాజు, మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిరాల యాదగిరి,కందాల రాము,మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాజబోయిన శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి ధర్మా రెడ్డి,మున్సిపల్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బొల్లబోయిన నాగమణి, వజ్జల శేశాంత్ (బన్నీ), కట్ట శ్రీకాంత్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు ఏలకుర్తి బాను చందర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.








# సిఎం రేవంత్ రెడ్డి ప్రజల పక్షాన ఉంటారు

### సన్న బియ్యం పంపిణీలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 1 :**

పేదలకు లబ్ధి చేరే ప్రతి కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ, సిఎం రేవంత్ రెడ్డి ప్రజల పక్షాన ఉంటారని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ దుకాణాలలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. మేడ్చల్ మున్సిపాలిటీ, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలతో పాటు మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట్, డబిల్ పూర్, లింగాపూర్, కోనాయిపల్లి, మైసిరెడ్డి పల్లి, రావల్ కోల్, సోమారం, సైదోనిగడ్డ తండా, రాజబొల్లారం, రాజబొల్లారం తండా గ్రామాల్లో రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ, మేడ్చల్ మున్సిపాలిటీ లతో పాటు పలు గ్రామాల్లో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 3.10 కోట్ల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో దాదాపుగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం లాంటి పథకాలు ఇప్పటికే అమలవుతున్నాయని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను తప్పకుండా పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.




# కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తే ముందస్తు అరెస్టులా

### : శామీర్ పేట్ మండల బిజెపి అధ్యక్షులు కొరివి కృష్ణ ముదిరాజ్

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 1 :**

యూనివర్సిటీ భూములను అమ్ముతూ, అరాచక వైఖరికి పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తున్న బిజేపి నాయకులను అక్రమ అరెస్టు చేయడం సిగ్గుచేటని శామీర్ పేట్ మండల బిజేపి అధ్యక్షులు కొరివి కృష్ణ ముదిరాజ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన హెచ్ సి యు భూముల అమ్మకం విషయంలో ఎలాంటి అవకతవకలు జరగకూడదని శామీర్ పేట్ మండలంలోని పలువురు బిజేపి నాయకులను మంగళవారం పోలీసులు ముందుస్తు అరెస్టు చేశారు. శామీర్ పేట్ పోలీసులు అరెస్టు చేసిన బిజేపి నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీస్ స్టేషన్ కాంగ్రెస్ డౌన్ డౌన్, సిఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ బిజేపి నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శామీర్ పేట్ మండల బిజేపి అధ్యక్షులు కొరివి కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ పాలన అంటే రియల్ ఎస్టేట్ దందాకు మారుపేరు లాగ మార్చిన రేవంత్ ప్రభుత్వ తీరును ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ మండల బిజేపి మాజీ అద్యక్షులు హృదయ్ కుమార్, బిజేపి నాయకులు మాధవరెడ్డి, నరేందర్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, శరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు.



